జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ, డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com

www.jatheeyavaartha.com

# జాతీయ వార్త

తెలుగు దిన పత్రిక



చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761



epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

బుధవారం | 18-6-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 372 పేజీలు: 4 వెల : రూ.7


# అల్లుడు కాదు.. కాలయముడు





* గత కొన్నేళ్లుగా భార్య, మామను వేధిస్తున్న అల్లుడు
* పెద్దమనుషుల దృష్టికి తీసుకువెళ్లిన మామ
* దారికాచి కత్తితో మామపై దాడి చేసిన అల్లుడు
* ఘటనాస్థలంలోనే కుప్పకూలిన మామ
* పరారీలో నిందితుడు
* దర్యాప్తు చేస్తున్న పోలీసులు
* మండవల్లిలో విషాదం

**ఇచ్ఛాపురం, జూన్ 17 (వార్త):** కన్యాదానం చేసిన మామనే కర్కశంగా అల్లుడు హత్య చేసిన ఘటన ఇచ్ఛాపురం మండలం మండపల్లి గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే మండపల్లి గ్రామానికి చెందిన బర్రి గంగయ్య (59) తన మేనల్లుడు అయిన పాతిర్ల దాశరధికి తన కుమార్తెను ఇచ్చి వివాహం చేశాడు. వీరికి ఇద్దరు పిల్లలు. దాశరధి డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. గత కొంతకాలంగా కన్న వారి ఇంటి వద్దనే కుమార్తె ఉంటుంది. ఈ విషయాన్ని పెద్దల దృష్టికి తీసుకువెళ్లేందుకు ప్రయత్నిస్తుండగా సచివాలయం సమీపంలో దారి కాచి తనతో తెచ్చుకున్న కత్తితో మామ బర్రి గంగయ్య కడుపులో అల్లుడు దాశరధి పొడిచాడు. దీంతో గంగయ్య అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. దీన్ని గమనించిన స్థానికులు హుటాహుటిన ఆసుపత్రిలో చేర్పించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. నిందితుడు ద్విచక్ర వాహనంపై పరారయ్యాడు. రూరల్ ఎస్సై ఈ. శ్రీనివాసరావు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబీకులకు అప్పగించారు. గంగయ్యకు భార్య జనకమ్మ, ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు. వ్యవసాయ పనులు చేసుకునే గంగయ్య పెద్ద కుమార్తె డిల్లమ్మను దాశరధికి ఇచ్చి పెళ్లి చేశాడు. ఐదేళ్ల క్రితం వీరి వివాహం జరిగింది. మద్యానికి బానిసై తరచు గొడవ పడుతుండేవాడు. గర్భవతిగా ఉన్న తన కుమార్తెను డెలివరీ నిమిత్తం ఇంటికి తీసుకెళ్లగా మగ బిడ్డకు జన్మనిచ్చింది. తర్వాత పెద్దల సమక్షంలో బాగా చూసుకుంటానని చెప్పి తిరిగి తనతో తీసుకువెళ్లాడు. రెండవ కాన్పులో మరో పాప



జన్మించింది. మరల గొడవలు జరుగుతుండడంతో తిరిగి కన్నవారి ఇంటికి డిల్లమ్మ చేరుకుంది. బైకు కావాలని గొడవ చేయడంతో డ్వాక్రాలో రుణం తీసుకుని బైక్ కొనిపెట్టారు. డ్వాక్రా రుణాన్ని చెల్లించకుండానే మళ్లీ అల్లుడు వేధించసాగాడు. ఈ విషయాన్ని పెద్దలు దృష్టికి తీసుకు వెళ్లేందుకు సైకిల్‌పై గంగయ్య వస్తుండగా దారి కాసి కత్తితో దాశరథి పొడిచాడు. గంగయ్య మృతితో ఆ కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## ఈదుపురంలో ఘర్షణ

* కర్రలు, కత్తులతో కొట్టుకున్న ఇరువర్గాలు * ఇద్దరి పరిస్థితి విషమం * మరో ఆరుగురికి తీవ్ర గాయాలు * క్షతగాత్రులకు బరంపురం తరలింపు * ఘర్షణకు దారి తీసిన పిల్లల గొడవ
* గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు




4లో


## పలాసపురంలో చోరీ




4లో


# యోగాంధ్రను.. దిగ్విజయం చేద్దాం




* ప్రధాని పాల్గొనే కార్యక్రమం విజయవంతం చేయండి * ప్రతి శాఖ సమన్వయం అవసరం
* జిల్లా నుంచి 20వేల మంది * భీమిలి స్పాట్ జిల్లాకు కేటాయింపు 15వేల మంది ప్రజలు, 5వేల మంది విద్యార్థులు * అన్ని సదుపాయాలు కల్పించాలి * జిల్లా నుంచి 150 ఆర్టీసీ, 400 ప్రైవేట్ బస్సులు * ఇన్‌చార్జి మంత్రి శ్రీనివాస్, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు * వివిధ శాఖల అధికారులతో సమీక్ష

**శ్రీకాకుళం, జూన్ 17(వార్త):** విశాఖపట్నంలో జరిగే యోగాంధ్రలో ప్రధాని నరేంద్ర మోదీ హాజరవుతున్నారని, ఈ కార్యక్రమం వల్ల రాష్ట్రానికి గొప్ప గౌరవం దొరుకుతుందని జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ రావు, వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నా యుడు స్పష్టం చేశారు. ప్రతి శాఖ సమన్వయంతో, సమగ్ర పర్యవేక్షణతో ముందుకు సాగాలన్నారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధ్యక్షతన సమ న్వయ సమావేశం నిర్వహించారు. జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, ఎమ్మెల్యేలు, యోగాంధ్ర ఇన్‌చార్జిలు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా మంత్రులు మాట్లాడుతూ ఇది సాధారణ కార్యక్రమం కాదని, గిన్నిస్ బుక్‌లో స్థానం దక్కించే మహా కార్యక్రమమని చెప్పారు. ప్రధాని మోదీ యోగాను అంతర్జాతీయంగా గుర్తింపు పొందేలా చేసిన నేపథ్యంలో, ఆయన అగ్ర నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్‌లో యోగా ఉత్సవం జరగడం గర్వకారణమన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు స్వయంగా కేంద్రాన్ని అభ్యర్థించి ఈ అవకాశాన్ని తెచ్చారని, దీనిని దిగ్విజయం చేయడమే లక్ష్యంగా పని చేయా లని మంత్రులు వ్యాఖ్యానించారు. శ్రీకాకుళం జిల్లా నుంచి విశాఖకు వెళ్లే ప్రణాళికలను జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పవర్ పాయింట్ ప్రజెం టేషన్ ద్వారా వివరించారు. జిల్లా నుంచే 20 వేల మంది విశాఖ కార్యక్రమా నికి వెళతారని కలెక్టర్ తెలిపారు. 150 ఆర్టీసీ, 400 ప్రైవేట్ బస్సులు ఇందు కోసం ఏర్పాటు చేశామన్నారు. వీరిలో 15 వేల మంది సామాన్య ప్రజలు కాగా, మిగతా 5 వేల మంది ఇంటర్ ఆపై చదువుతున్న విద్యార్థులు ఉంటా రన్నారు. భీమిలి స్పాట్ జిల్లాకు కేటాయించగా, అక్కడే వేదిక వద్ద అల్పా హారం ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. తిరుగు ప్రయాణంలో ప్యాకేజ్డ్ భోజనం అందజేయాలని మంత్రులు ఈ సందర్భంగా సూచించారు. ట్రాఫిక్ నియం త్రణ, మరుగుదొడ్ల ఏర్పాటు విషయంలో ఎస్పీ కేవీ మహేశ్వర్‌రెడ్డికి ప్రత్యేక బాధ్యతలు అప్పగించారు. 9 పార్కింగ్ ప్రాంతాలు ఏర్పాటు చేశామని, పైడి భీమవరం దాటి జిల్లాలోని ప్రజలకు దాబాలు, పెట్రోల్ బంకులు, నేషనల్ హైవే టాయిలెట్ల వద్ద శుభ్రమైన వసతులు కల్పించనున్నట్టు వివరించారు. జిల్లాలో వివిధ శాఖల భాగస్వామ్యంతో, ఆయుష్ శాఖ పర్యవేక్షణలో యోగా పై ఇప్పటికే ప్రత్యేక శిక్షణలు నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈనెల 21న నిర్వహించనున్న యోగాంధ్ర 2025 కోసం జిల్లాలో 6,500 వేదికలు గుర్తించగా, అందులో 3,500 పాఠశాలలు ఉన్నాయన్నారు. జిల్లాలో కార్యక్ర మానికి సంబంధించి ఇప్పటికే 9.5 లక్షల మంది రిజిస్ట్రేషన్ పూర్తయిందని తెలిపారు. రెండు లక్షల మందికి పైగా విద్యార్థులు ఈనెల 21న కార్యక్ర మంలో పాల్గొంటారని.. మొత్తం 10 లక్షల మందిని కార్యక్రమంలో భాగస్వాములుగా చేయాలన్నదే లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. యోగాభ్యాసం చేసే వారంతా ఆరోజున సిద్ధం చేసేలా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలన్నారు. అలాగే అదే రోజున శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో కూడా యోగా చేస్తారన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు కూన రవికుమార్, బగ్గు రమణమూర్తి, గొండు శంకర్, నడు కుదిటి ఈశ్వరరావు, కుమార్ రాజా, నారాయణరెడ్డి, కాగిత కృష్ణ ప్రసాద్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## లొహరిబంద పంచాయతీ కార్యదర్శి ఆకస్మిక మృతి



**మందస, జూన్ 17(వార్త):** మందస మండలంలోని లొహరిబంద పంచాయతీ కార్యదర్శి ఎం.సతీష్ బాబు(53) ఆకస్మికంగా మరణించారు. శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో ఉంటున్న ఆయన అక్కడనే మృతి చెందారు. విజయవాడ మంగళగిరికి చెందిన సతీష్ బాబు 2022 జులై మందస మండలానికి బదిలీపై వచ్చారు. అప్పటి నుంచి నుంచి నేటి వరకు లొహరిబంద పంచాయతీ కార్యదర్శిగా పని చేస్తున్నారు. సోమవారం అర్ధరాత్రి సమయంలో ఛాతినొప్పిగా ఉందని చెప్పడంతో కుటుంబీకులు ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆయన గుండెపోటుతో మరణించినట్టు చెబుతున్నారు. సతీష్ బాబు భార్య టీచర్ గా పని చేస్తున్నారు. వీరికి ఇద్దరు పిల్లలున్నారు. పీఎస్ సతీష్ బాబు మృతి పట్ల మందస మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం ప్రతినిధులు సంతాపం తెలిపారు.

# ఆర్థికాభివృద్ధికి ఉన్నతి దోహదం



**మందస, జూన్ 17(వార్త):** ప్రభుత్వం షెడ్యూల్ కులాలు, తెగలు, జాతుల మహిళా సంఘ సభ్యులు పంచ సూత్రాలు పాటిస్తూ, గతంలో ఇచ్చిన రుణాలను శతశాతం రీపేమెంట్ చేసినట్ అర్హులందరూ ఉన్నతి పథకాన్ని వినియోగించుకుంటూ ఉపాధి పొంది ఉన్నతంగా జీవించవచ్చని వెలుగు ఐ.టి.డి.ఎ. అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. స్థానిక మందస పంచాయతీలో గల రెల్లి వీధి మహిళా స్వయం శక్తి సంఘాల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రాంతంలో మహిళలు ఒక్కొక్కరిగా సాధించలేని చాలా విషయాలు అంతా ఒక్కటై స్వయం శక్తి సంఘాలలో సాధించ గలిగారని ఆయన వివరించారు. మంచి సంఘాలలో అర్హులకు మైక్రో క్రెడిట్ ప్లాన్ ప్రకారం వారి ఆదాయాభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన ఋణ సౌకర్యం కల్పించాలని క్లస్టర్ కోఆర్డినేటర్ బాలకృష్ణను ఆదేశించారు. నిరక్షరాస్యులైన మహిళలు ఉల్లాస్ పథకం ద్వారా కొంతమేరకు అక్షరాస్యులు కాగలరన్నారు. మహిళలంతా సంఘంలో జరుగుతున్న ఆర్థిక లావాదేవీలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పుస్తక నిర్వహణలో సంగ్రహ పట్టికలు వేసుకొని వ్యక్తిగత ఖాతాలో ఖచ్చితంగా లావాదేవీలు అన్ని నమోదు చేయించుకోవాలన్నారు. బ్యాంకులకు గాని ,ప్రభుత్వ కార్యాలయాలకు గాని ఒక్కరిగా వెళ్లలేక గతంలో ఇతరులపై ఆధారపడిన ఎంతోమంది మహిళలు నేడు ఏ బ్యాంకులో చూసినా, ఏ కార్యాలయంలో చూసినా, ఏ సమావేశంలో చూసినా మహిళలే ముందు వరసలో ఉంటున్నారని వివరించారు. మహిళలు అంతా ఒక్కటై సమావేశాలు జరిపించుకొని అవగాహన పొందిన తర్వాత కేవలం ఆర్థిక అంశాలతో పాటు సామాజిక, సాంస్కృతిక, ఆరోగ్యపరమైన, కుటుంబపరమైన చాలా అంశాలలో మహిళలే కీలకపాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో లీగల్ కోఆర్డినేటర్ తారక మోహన్, క్లస్టర్ కోఆర్డినేటర్లు స్వామినాయుడు, రమేష్ తో పాటు డేటా ఎంట్రీ ఆపరేటర్ రాజారావు, వివోఏ. నీరజా తదితరులు పాల్గొన్నారు.



## నవ ధాన్యాల సాగుపై రైతులకు అవగాహన

**కొత్తూరు, జూన్ 17(వార్త):** వరి పంట ఎదలో నవధాన్యాలు సాగుపై ఎంటీ సూర్యనారాయణ అధ్వర్యంలో శోభనాపురం రైతులకు మంగళవారం అవగాహన కల్పించారు. ఎదలో ఒక ఎకరానికి మినుములు,పెసలు, ఉలవలు, బబ్బుర్లు, నువ్వులు, తోట కూర, గోంగూర, ముల్లంగి వంటి పంటల విత్తనాలు, వరి విత్తనాలతో కలిపి నీరుగా భూమిలో కలిపి వేసుకోవాలని రైతులకు సూచించారు. తద్వారా మొక్కలు ఆరోగ్యంగా పెరిగి మంచి దిగుబడి వస్తుందని తెలిపారు. ముఖ్యంగా ఎదలో కలుపు నివారణ తగ్గిస్తుంది. కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జి చిన్నమ్మి, రైతులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి పాఠశాలకు మొక్కలందించిన వెన్నెల



**మందస, జూన్ 17(వార్త):** కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థిని తెప్ప వెన్నెల తన జన్మదినం సందర్భంగా పాఠశాలకు మొక్కలను బహూకరించింది. మొక్కలను ప్రధానోపాధ్యాయుడు కె.వేణుగోపాల్ ఆధ్వర్యంలో పాఠశాల ప్రాంగణంలో వెన్నెల, ఆమె కుటుంబసభ్యులు నాటారు. కార్యక్రమంలో విద్యార్థిని తల్లి తెప్ప జ్యోతి, కుటుంబసభ్యులు తెప్ప రవికుమార్, తెప్ప గోపి, ఉపాధ్యాయులు ఎస్.గణేశ్వరరావు, జి.భీమారావు, ఎం.లక్ష్మణరావు, జి.జానకమ్మ, బి.పాపమ్మ, ఎం.చిత్రసేను, ఎం.దామోదరం, పూర్వ విద్యార్థిని పైల కీర్తన పాల్గొన్నారు.

# అధికారుల తీరుతో విద్యార్థికి అన్యాయం



**-ధ్రువపత్రం మంజూరుకు అవస్థలు**

**మందస, జూన్ 17(వార్త):** అధికారుల తీరుతో ఓ విద్యార్థికి అన్యాయం జరిగిందని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. మందస తహసీల్దార్ కార్యాలయం ద్వారా మంజూరైన ఈడబ్ల్యుఎస్ సర్టిఫికెట్లో తన కుమారుడు ఆర్.బాలాజీ ఫొటో లేదని, ఫొటోలో లేని సర్టిఫికెట్ నీట్ కౌన్సెలింగ్లో అనుమతించరని మందస పట్టణానికి గ్రామానికి చెందిన బాలాజీ తండ్రి ఆర్.దిలీప్‌కుమార్ చెప్పారు. ఈ మేరకు డిప్యూటీ తహసీల్దార్ కింతలి రామకృష్ణకు ఒక వినతి పత్రం అందజేశారు. ఈ సమస్యను తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేశామని, సుమారు 18రోజులు అవుతోందన్నారు. సమస్యను పరిష్కరించడం లేదని దిలీప్‌కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు.

సర్టిఫికెట్ మంజూరులో ఆల స్యంతో భవిష్యత్తులో తన కుమారుడి ఉన్నత విద్యాభి వృద్ధికి ఆటంకం కలిగి నష్టపోయే పరిస్థితులు కనిపిస్తు న్నాయన్నారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి తన కుమారుడికి న్యాయం చేయాలని దిలీప్‌కుమార్ కోరారు.

## టీడీపీ మండలాధ్యక్షుడు పద్మనాభంకి ఘన సన్మానం



**ఇచ్ఛాపురం, జూన్ 17(వార్త):** మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు లోపింటి పద్మనాభంను పాయి తారీ గ్రామంలో తెలగవీధిలో ఘనంగా సన్మానించారు. మహిళలు. జనసేన యువత సంయుక్తంగా సన్మానించారు. కార్యక్రమంలో వలపల కిరణ్‌కుమార్, వలపల కృష్ణారావు, లైజెట్టి కేశవరావు, వలపల నిరంజన్ పాల్గొన్నారు.

# మహిళల భద్రతకు శక్తి యాప్

**విద్యార్థినులకు విస్తృతంగా అవగాహన**

**- మహిళా ఎస్ఐ చంద్రకళ**



**శ్రీకాకుళం, జూన్ 17(వార్త):** మహిళల భద్రతకు శక్తి యాప్ ఓ రక్షణ కవచం అని,శక్తి యాప్, మహిళల భద్రత గురించి విద్యార్థులకు శ్రీకాకుళం శక్తి పోలీసు బృందం ఎస్సై చంద్రకళ అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం శ్రీకాకుళం సబ్ పట్టణ పరిధిలో స్థానిక ఉమెన్ జూనియర్ కళాశాలలో ఎస్సై చంద్రకళ తన శక్తి టీమ్ సిబ్బంది శక్తి యాప్ తో మహిళలు, విద్యార్థులు కు రక్షణ భద్రత ఉంటుందని కావున ప్రతి ఒక్క మహిళ శక్తి యాప్ ఫోన్లో నిక్షిప్తం చేసుకుని రిజిస్ట్రేషన్ కావాలని శక్తి బృందాలు మహిళలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ శక్తి యాప్ యొక్క ప్రయోజనాలు సేవలు వివరించి మహిళలు అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ స్టేషన్ కు వెళ్లాల్సిన అవసరం లేకుండా శక్తి అప్ ద్వారా 100,112లకు బటన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు అని , మహిళలకు ఆపద సమయంలో అత్యవసర సాయం అందించేందుకు శక్తి యాప్ ఒక ఆయధం గా పనిచేస్తుంది అన్నారు. కావున ప్రతి ఒక్క మహిళ విద్యార్థులు ఈ యొక్క ఫోన్లో డౌన్లోడ్, రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు.ఈ క్రమంలో ఆపదలో ఒంటరి మహిళలను శక్తి యాప్ ద్వారా ఏ విధంగా పోలీసులు భద్రత కల్పించారు అనే అంశంపై ఓ వీడియో రూపంలో అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలు భద్రత రక్షణ కొరకు అందుబాటులోకి తీసుకువచ్చిన శక్తి యాప్ ఉపయోగం, సేవలు, నిక్షిప్తం, రిజిస్ట్రేషన్ గురించి పాఠశాల, కలశాల విద్యార్థులకు విస్తృత స్థాయిలో శక్తి బృందాలు వారి వారి పరిధిలో ఉన్న పాఠశాలలు, కళాశాలలో శక్తి యాప్ యొక్క ఆవశ్యకత ప్రాధాన్యత శక్తి యాప్ ద్వారా అందించే సేవలు ఇతర ఇతర వివరాలు గురించి అవగాహన కల్పించారు.

## ఒడిశా వాసులను అలరించిన నృత్యాలు

**ఇచ్ఛాపురం, జూన్ 17(వార్త):** బరంపురంలో నిర్వహించిన వికాస్ మేళా 2025లో సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఇచ్ఛాపురం వెంకటేశ్వర మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీకి చెందిన చిన్నారులు చేసిన కూచిపూడి నృత్యాలు అందరినీ అలరించాయి. నాట్యాచార్య లక్ష్మణ్‌కుమార్ దాస్ ఆధ్వర్యంలో సంస్థ అధ్యక్షులు చిన్నా గురు స్వామి నాట్య గురువు బలివాడ శృతి పట్నాయక్ పర్యవేక్షణలో నాట్య గురువులు కావ్య శైలు పూజ జయలక్ష్మి శ్వేతా రాణి జాగృతి చిన్నారులు లిఖిత సింధు పల్లవి దీపిక మధు శ్రీ జాహ్నవి చేసిన మహాగణపతి రామాయణ శబ్దం ప్యూర్ క్లాసికల్ శాస్త్రీయ నృత్యం అందరికీ అలరించాయి. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి సంబల్పురి ఒడిసి కథక్ మోహిని అట్టం వివిధ నృత్యాలు కళాకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .ఈ కార్యక్రమం నిర్వహించినటువంటి ఒరిస్సా గవర్నమెంట్ కి సెంట్రల్ గవర్నమెంట్ కి నాట్యాచార్య లక్ష్మణ్ కుమార్ దాస్ కి వెంకటేశ్వర నాట్య బృందం చిన్నా గురు స్వామి దంపతులు గురువులు అభినందనలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో కళాకారులకు డిపార్ట్ డిస్ట్రిక్ట్ కల్చరల్ ఆఫీసర్ గంజాం కళాకారులకు జ్ఞాపకాలు అందించారు.



# కొత్తూరు టీడీపీ అధ్యక్షుడిగా అగతముడి మాధవరావు



**కొత్తూరు, జూన్ 17 (వార్త):** పాతపట్నం నియోజకవర్గం టీడీపీ పార్టీ సంస్థాగతంగా మరింత బలోపేతం చేయడం కోసం పార్టీ కార్యకర్తలు, ముఖ్య నాయకుల సమక్షంలో నియోజకవర్గం లోని ఐదు మండలాల అధ్యక్షుల ఎంపికలను స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవింద రావు ఆధ్వర్యంలో పాతపట్నం లోని టీడీపీ కార్యాలయం లో జరిగాయి. ఇందులో భాగంగా కొత్తూరు మండల టిడిపి పార్టీ అధ్యక్షులుగా సీనియర్ టిడిపి నాయకులు, మాజీ మండల అధ్యక్షులు అగతముడి మాధవరావు, మండల ప్రధాన కార్యదర్శిగా ఆరుబోలు దశరథ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మాధవరావు మాట్లాడుతూ తనకు ఈ అవకాశాన్నిచ్చిన ఎమ్మెల్యే మామిడి గోవిందరావుకు కృతజ్ఞతలు తెలిపారు.కొత్తూరు మండలంలో టీడీపీ పార్టీని మరింత బలోపేతం చేయటం కోసం నిరంతరం కృషి చేస్తానని, ప్రతి టీడీపీ కార్యకర్తకు భరోసాగా ఉంటానని తెలిపారు. మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలకు అగతముడి మాధవరావు శుభాకాంక్షలు తెలిపారు.

జాతీయ వార్త

తెలుగు దిన పత్రిక

శ్రీకాకుళం

## భవిత కేంద్రంలో ఫిజియోథెరపీ

**ఇచ్ఛాపురం, జూన్ 17(వార్త):** ముత్యాలమ్మ పేటలో ఉన్న భవిత కేంద్రంలో ఫిజియోథెరపీ సేవలు మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పురపాలక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ధనలక్ష్మి హాజరయ్యారు. 13 మంది పిల్లలకు ఫిజియోథెరపీ సేవలు అందించారు. కార్యక్రమానికి ఫిజియోథెరపిస్ట్ బి. అమూల్య, ఉపాధ్యాయులు టి.శివకుమార్, సహిత ఉపాధ్యాయులు సవర సూర్యం హెచ్.సోమేష్ పాల్గొన్నారు.





## ఆరోగ్యశ్రీలో ఉచిత నేత్ర వైద్య పరీక్షలు

**పలాస, జూన్ 17(వార్త):** నేత్ర వైద్యంకి సంబందించిన అన్ని శస్త్ర చికిత్సలు ఆరోగ్యశ్రీలో ఉచితంగా జరుగుతున్నాయని, ప్రజలు ఈ అవకాశంని వినియోగించుకోవాలని నేత్ర వైధ్యాధికారి రోణంకి వెంకటరమణ అన్నారు. జిల్లా ఆంధత్వ నివారణ సంఘం, శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి, వైజాగ్ వారి సహాకారం మంగళవారం పలాస సత్యసాయి మందిరంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. శంకర్ ఫౌండేషన్ నేత్ర వైద్య బృందం, నేత్ర వైద్య అధికారి రోణంకి వెంకటరమణ కంటి పరీక్షలు నిర్వహించారు. 105 మందికి కంటి పరీక్షలు జరుపగా, 55మందిని కంటి శుక్లాల ఆపరేషన్‌కు రిఫెర్ చేశారు. కార్యక్రమంలో సత్యసాయి సేవాసమితి కన్వినర్ ఇప్పిలి తిరుమలరావు, శంకర్ ఫౌండేషన్ నేత్రవైద్య బృందం ఆప్టమ్ వివేకా వర్మ, క్యాంపు మేనేజర్ కెఎ రాజు, సిఓ కోఆర్డినేటర్ సాయికుమార్, సత్యసాయి సేవాసమితి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## రాజమ్మ కాలనీలో ఉచిత వైద్య శిబిరం



**పలాస, జూన్ 17(వార్త):** పలాస నియోజకవర్గ ఎమ్మెల్యే గౌతు శిరీష సూచనల మేరకు పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ 29వ వార్డులో శ్రీకాకుళం జేమ్స్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం మంగళవారం రాజమ్మ కాలనీలో నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 136 మందికి గుండె, రక్తపోటు, చక్కెర వ్యాధులకు, కంటికి సంబంధించిన పరీక్షలు జరిపి వారికి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో 29వ వార్డు కౌన్సిలర్ జోగ త్రివేణి మల్లేశ్వరరావు, వార్డు ప్రజలు, తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## విద్యా మిత్ర కిట్లు పంపిణీ



**ఇచ్ఛాపురం, జూన్ 17(వార్త):** పంజా స్ట్రీట్‌లోని మునిసిపల్ పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా మిత్ర కిట్‌లు పంపిణీ చేశారు. విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాం 3 జతలు, బెల్ట్, షూస్, సాక్స్ 2 జతలు, స్కూల్ బ్యాగులు విద్యార్థులకు అందజేశారు. మండల విద్యాశాఖాధికారి అప్పారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయు.ధనలక్ష్మి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## యోగాంధ్రలో ప్రజలు పాల్గొనేలా చూడాలి

**పలాస, జూన్ 17(వార్త):** యోగాంధ్రలో సిటిజన్ పాల్గొనే విధంగా చూడాలని పలాస మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నెలరోజుల పాటుగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంనకు భారత దేశ ప్రధానమంత్రి ఈనెల 21వ తేదీన విశాఖపట్నంలో హాజరవుతున్న ఈ కార్యక్రమము లో పౌరులను భాగస్వామ్యం చేసే పనిలో భాగంగా సిటిజన్ యోగా రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించమని ప్రభుత్వం వారు ఆదేశించి ఉన్నందున, ఈ పురపాలక సంఘంలో సచివాలయంల వారీగా యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనుటకు గాను సచివాలయంలు సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సిటిజెన్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని నెలరోజులుగా నిర్వహించడం జరుగుచున్నది. దానిపై కమిషనర్ వారి చాంబర్ ఏ సచివాలయం పరిధిలో తక్కువగా రిజిస్ట్రేషన్లు జరిగి ఉన్నదానిపై రివ్యూను నిర్వహించారు. ఈ సిటిజన్ యోగా రిజిస్ట్రేషన్ల కార్యక్రమంలో పద్మనాభపురం సచివాలయం, పూజారి వీధి సచివాలయం, పెంటవీధి సచివాలయం, గాంధీనగర్ సచివాలయం, హరిజన వీధి సచివాలయంల వారు తక్కువగా రిజిస్ట్రేషన్ లు చేసి ఉన్నందున త్వరగా సిటిజన్ రిజిస్ట్రేషన్ లు చేయించవలసిందిగా కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అన్ని సచివాలయంల కార్యదర్శులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# విశాఖ యోగాంధ్రకు శ్రీకాకుళం నుంచి 20 వేల మంది

**అరసవెల్లిలో ఘనంగా యోగా కార్యక్రమం**



**శ్రీకాకుళం, జూన్ 17(వార్త):** ఈ నెల 21న విశాఖపట్నంలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొననున్న భారీ స్థాయి యోగాంధ్ర కార్యక్రమానికి జిల్లావాసులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారు. శ్రీకాకుళం నుంచి 20వేల మంది కార్యక్రమానికి బయలుదేరనున్నారు. ఈ మేరకు అన్ని శాఖల అధికారులు ప్రజలతో కలిసి పూర్తిస్థాయిలో సన్నద్ధంగా ఉండాలని జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్‌ఓ) వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. జిల్లాలో చారిత్రక ప్రదేశాలను నిర్వహించే యోగాలో భాగంగా అరసవిల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయ ప్రాంగణంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమాన్ని ప్రముఖ యోగా గురువు పాండ్రంకి మురళీకృష్ణ పర్యవేక్షించారు. వేదికపై యోగా నిపుణులు మురళి, స్వాతి, కల్పన, గాయత్రి, కిరణ్‌లు మార్గదర్శకత్వం వహించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో డాన్స్ టీచర్ నీరజాల సుబ్రహ్మణ్యం శిష్య బృందం నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఇక అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని అదే రోజు (జూన్ 21న) శ్రీకాకుళంలో 80 ఫీట్ల రోడ్డులో లేదా ఆర్ట్స్ కాలేజ్ ప్రాంగణంలో 3వేల మంది పాల్గొనేలా యోగా కార్యక్రమం నిర్వహించనున్నట్లు డీఆర్‌ఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడీఎస్ పీడీ శాంతిశ్రీ, టూరిజం అధికారి నారాయణరావు, డబ్ల్యూఎంఏ పీడీ సుధాకరరావు, ఆయుష్ అధికారి డా. పి. జగదీష్, డా. ఉత్తమ్ రాజ్ రాణా, జె. శేఖరరావు తదితర అధికారులు పాల్గొన్నారు. ఎన్‌వైఎస్‌ఎఫ్ ఉపాధ్యక్షులు కొంక్యాన మురళీ తదితరులు యోగా శిక్షణ నిర్వహించారు.

# జర్నలిస్టుపై దాడి సరికాదు

**-కేసు ఎందుకు కట్టలేదని రెండో పట్టణ సీఐపై ఆగ్రహం వ్యక్తం చేసిన మంత్రి అచ్చెన్న**

**-నీళ్లు నమ్ములుతూ..తెల్లమొహం వేసిన.. సీఐ ఈశ్వరరావు**

**-సీఐ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నాడని మంత్రి దృష్టికి తీసుకువెళ్లిన ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ యూనియన్ నాయకులు**



**శ్రీకాకుళం, జూన్ 17(వార్త):** నగరంలో సాయంకాల దినపత్రిక సీమాంధ్ర విజన్ ఎడిటర్ ఇంటి పై దాడి జరిగిన విషయాన్ని రాష్ట్ర మంత్రివర్యులు అచ్చెన్నాయుడు అడిగి తెలుసుకొని.. రెండవ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ని పిలిచి మందలించి విద్యుత్ శాఖ ఏడిపై కేసు ఎందుకు కట్టలేదని ప్రశ్నించారు..? దీనిపై రెండవ పట్టణ సిఐ నీళ్లు నమ్ములుతూ..సమాధానం చెప్పలేక తెల్ల మొహం వేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..జర్నలిస్టులు వృత్తిపరంగా ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని నిత్యం పోరాటపతిమతో వార్తా కథనాలు రాస్తారు. అటువంటి వ్యక్తులపై వ్యక్తిగతంగా కొంతమంది కక్ష తీర్చుకోవడానికి అనేక ఆరోపణలు చేస్తారు.. కాబట్టి జర్నలిస్టులకు ప్రభుత్వ పరంగా మనం భరోసా కల్పించాలి తప్ప.. వారిపై దాడులకు తెగబడ్డ వారిపై రక్షించే పనులు ఉండకూడదని రెండో పట్టణ సీఐ కి మంత్రి అచ్చెన్నాయుడు సూచనలు సూచించారు. తక్షణమే ఇరువర్గాలని పిలిపించి నిజానిజాలు తెలుసుకొని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సీఐ కి ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా శ్రీకాకుళం జిల్లాలో గత ప్రభుత్వం ఎన్నో తప్పుడు కేసులు జర్నలిస్టులపై పెట్టారని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చి జర్నలిస్టులకు చక్కటి గుర్తింపునిచ్చి... జర్నలిస్టులను గౌరవిస్తుందని ఇటువంటి తరుణంలో కొంతమంది అవినీతి అధికారులు వారిపై రాస్తున్న కథనాలకు వ్యక్తిగతంగా కక్షగా తీర్చుకుంటున్నారని అంతేకాకుండా వీళ్లైతే లంచాలిచ్చి.. జర్నలిస్టులపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారని.. రాష్ట్ర మంత్రివర్యుల దృష్టికి ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ అధ్యక్ష.. కార్యదర్శులు.. డోల శంకర్ రావు, డాఎం తిత్తి ప్రవీణ్ కుమార్, రాష్ట్ర బాధ్యులు డోల అప్పన్న, పేడాడ హేమసుందర్, ఆకుల మాధవ్, అద్దంకి సురేష్, బొడ్డేపల్లి రాజేష్, టంకాల గోవింద్ తదితరులు రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కు జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు గురించి వివరించారు...వాటికి స్పందిస్తూ జర్నలిస్టులపై దాడులు జరిగితే వెంటనే స్పందించాలంటూ దీనిపై జిల్లా ఎస్పీ, డీఎస్పీలతో సంప్రదిస్తానని తెలిపారు.

## అభివృద్ధి, సంక్షేమం చూసి ఓర్వలేక ..

# వైసీపీ విషం చిమ్ముతోంది

**- పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష**



**పలాస, జూన్ 17(వార్త):** అభివృద్ధి, సంక్షేమం చూసి ఓర్వలేక వైసీపీ విషం చిమ్ముతుందని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రతి తల్లి సంతోషంగా సంక్షేమం ఉండేలా తల్లికి "వందనం" అమలు చేస్తున్న నారా లోకేష్ ఇంట్లో ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికి తల్లికి వందనం కార్యక్రమం కింద రూ.15 వేలు ఇస్తుంటే వైసీపీ నేతలు తప్పుడు ప్రచారాలు చేస్తూ విద్యార్థులకు తీరని ద్రోహం చేస్తున్నారని మండిపడ్డారు. రూ.2 వేలు లోకేష్ జేబుల్లోకి పోయాయంటూ వైసీపీ నేతలు దిగజారుడు ఆరోపణలు చేస్తున్నారని, దమ్ముంటే రుజువు చేయండి. ఆధారాలు లేని ఆరోపణలు చేయడమే వైసీపీ నేతల పని. కనీసం తల్లికి కూడా గౌరవం ఇవ్వలేని జగన్ రెడ్డి నేడు తల్లికి వందనం గురించి మాట్లాడడం సిగ్గుచేటు. వైసీపీ పాలనలో రూ.13 వేలు ఇచ్చారు. అంటే రూ.2 వేలు జగన్ జేబుల్లోకి పోయాయా? తాడిపల్లి ప్యాలెస్కు చేరాయా? జగన్ పాలనలో 42 లక్షల మందికి మాత్రమే ఇస్తే కూటమి ప్రభుత్వం 67.27 లక్షల మంది విద్యార్థులకు తల్లికి వందనం ఇస్తుంది. ఇచ్చిన మాటను సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ బాబు నిలబెట్టుకున్నారు. ప్రతి విద్యార్థికి తల్లికి వందనం వర్తింపు అవ్వాలని నారా లోకేష్ గారు కృషి చేస్తుంటే బులుగు ముఠా విష ప్రచారం చేస్తుంది. నేడు విద్యార్థుల తల్లుల ముఖాలు చిరునవ్వుతో వెలుగుతుందంటే కారణం నారా లోకేష్ వారి ముఖాలు ఆనందంతో వెలిగిపోవడం చూసి ఓర్వలేకే ఈ తప్పుడు రాతలు, తప్పుడు వార్తలు ప్రచారం చేస్తుంది. ఈ ముఠా. పిల్లల స్కూలు ఫీజు కోసం అప్పులు చేయాల్సిన అవసరం లేకుండా నారా లోకేష్ తల్లికి వందనం కార్యక్రమాన్ని తల్లులకు అందిస్తున్నారు. కుటుంబంలో ఒక్కరికే అనే షరతు పెట్టి పేద, మధ్య తరగతి విద్యార్థులను, వారి తల్లిదండ్రులను జగన్ మోహన్ రెడ్డి మానసికంగా వేదింపులకు గురి చేసిన విషయం వాస్తవం కాదా? అని మండిపడ్డారు.

## బీజేపీతో సుపరిపాలన

**ఇచ్ఛాపురం, జూన్ 17(వార్త):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ సుపరిపాలన అందిస్తుందని ఆ పార్టీ జిల్లా ట్రేడ్ సెల్ కన్వీనర్ జి. సాయి కామేష్ అన్నారు. ఉపాధిహామీ కూలీల తో మాట్లాడుతూ రైతులకు ఎరువుల రాయితీ, డ్రోన్ ల పై రాయితీ,మట్టి నమూనా లు,కనీస మద్దతు ధర, మహిళలు కు ఉచిత గ్యాస్ సిలిండర్ లు,ఉచిత రేషన్ అందిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నరేంద్ర,ఉమ మహేశ్వరి, వెంకటేశ్వరరావు,లక్ష్మీ రామ్మూర్తి, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## పలాసపురంలో చోరీ

**సోంపేట/ శ్రీకాకుళం క్రైం, జూన్ 17 (వార్త):** పలాసపురంలో సోమవారం రాత్రి ఓ ఇంట్లో దొంగలు పడ్డారు. కుటుంబీకులు ఇంట్లో నిద్రిస్తుండగా దొంగలు వెంటిలేటర్ తొలగించి ఇంటిలోకి ప్రవేశించి రెండు తులాల బంగారు ఆభరణాలు దొంగిలించారు. రైతు బెందాళం అశోక్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై లోవరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## దొంగతనం కేసులో ఒకరి అరెస్టు

నరసన్నపేట పట్టణంలోని తెలగవీధికి చెందిన గుజ్జల శేఖర్ ఇంట్లో జరిగిన చోరీ కేసులో మంగళవారం ఒకరిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై దుర్గాప్రసాద్ తెలిపారు. ఈనెల 12న శేఖర్ ఇంట్లో బంగారు గొలుసుతో పాటు చెవిదుద్దులు అపహరణకు గురయ్యాయి. ఈ కేసులో సుందరాపురం గ్రామానికి చెందిన ఎం.వెంకటరమణ అనే వ్యక్తిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా, వచ్చే నెల 1 వరకు రిమాండ్ విధించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

# ఈదుపురంలో.. ఘర్షణ

* కర్రలు, కత్తులతో కొట్టుకున్న ఇరువర్గాలు * ఇద్దరి పరిస్థితి విషమం
* మరో ఆరుగురికి తీవ్ర గాయాలు * క్షతగాత్రులకు బరంపురం తరలింపు
* ఘర్షణకు దారి తీసిన పిల్లల గొడవ * గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు
* చిచ్చు రేపిన జల్దీ ఫైవ్ ఆట

**ఇచ్ఛాపురం, జూన్ 17(వార్త):** ఇచ్ఛాపురం మండలం ఈదుపురం గ్రామంలో మంగళవారం సాయంత్రం ఇరు వర్గాల మధ్య ఘర్షణ చెలరేగింది. చిన్నపిల్లల మధ్య జరిగిన తగాదా కాస్త చిలికి చిలికి గాలివానై పెద్దలు కొట్లాటకు దారితీసింది. ఇరువురు రెండు వర్గాలుగా చీలిపోయి ఒకరిపై ఒకరు వాగ్వాదానికి దిగారు. ఆ తర్వాత కర్రలు కత్తులతో దాడికి దిగారు. దీంతో ఇరు వర్గాలకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. తీవ్రంగా గాయపడిన వారిని బరంపురం మెడికల్ కళాశాలకు అంబులెన్స్‌లో తరలించారు. మిగిలిన వారికి స్థానికంగానే వైద్య అందిస్తున్నారు. ఇరు వర్గాలు ఇచ్చిన ఫిర్యాదుల





మేరకు రూరల్ ఎస్ఐ శ్రీనివాసరావు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే ఐదు రోజుల క్రితం బుడ్డేపు జోగారావు, దాసరి జోగారావుల



మధ్య జల్దీ ఫైవ్ గేమ్ ఆడుతుండగా ఘర్షణ చెలరేగింది. పెద్దలు సముదాయించి పంపించారు. మంగళవారం నర్తు రాజా, దాసరి నాగరాజులు మళ్లీ



ఘర్షణకు దిగడంతో ఇది కాస్త పెద్దలకు చేరి వారి మధ్య ఇరు వర్గాలుగా విడిపోయి కొట్లాటకు దిగారు. అంబటి శంకర్, మద్దిల జగన్నాథం వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. కర్రలు, కత్తులతో పరస్పరం దాడి చేసుకోవడంతో తలలపై తీవ్ర




గాయాలు అయ్యాయి. అంబటి శంకర్ వర్గంలో అంబటి కుమార్, బోర మురళి, దువ్వు ఎల్లయ్య, దువ్వు ప్రశాంత్, బోర యువరాజ్, దుపాన జగన్నాథం లకు గాయాలయ్యాయి. మద్దిల జగన్నాథం వర్గంలో దాసరి రాజయ్య, నర్తు రాజా, దాసరి నాగరాజు, నవీన్, ఆసి లక్ష్మీనారాయణ, ఆనంద్‌లకు గాయాలయ్యాయి. అంబటి శంకర్, మద్దిల జగన్నాథంలను బరంపురం ఆసుపత్రికి తరలించారు. ప్రశాంతంగా ఉన్న ఈదుపురం గ్రామంలో ఇరు వర్గాలు రెండు సామాజిక వర్గాలుగా విడిపోయి ఘర్షణ పడటంతో రెండు గ్రూపుల మధ్య తిరిగి తగాదాలు ఏర్పడే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు. జల్దీ ఫైవ్ ఆట రెండు సామాజిక వర్గాల మధ్య చిచ్చుపెట్టింది.

# పాఠశాల ప్రారంభం రోజునే తల్లికి వందనం అమలు

* ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేశాం * అదే రోజు విద్యార్థులకు విద్యామిత్ర కిట్లు పంపిణీ * పాఠశాల భోజనంలో సన్నబియ్యం
* వైసీపీ జీర్ణించుకోలేక విమర్శలు * ఎమ్మెల్యే మామిడి గోవిందరావు

**పాతపట్నం, జూన్ 17(వార్త):** కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన తల్లికి వందనం పథకం విద్యార్థులకు తల్లులకు ఒక వరమని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. మంగళవారం పాతపట్నం నియోజకవర్గం కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. ఒకేరోజు రూ.10,000కోట్ల పైగా అర్హులైన విద్యార్థుల తల్లుల ఎకౌంట్లో రూ.13వేలు చొప్పున జమ చేయడం దేశ చరిత్రలో ఒక రికార్డు అని తెలిపారు. ప్రతి ఒక్కరూ గర్వపడే విధంగా సూపర్ పాలనకు తొలి అడుగులోనే ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. తల్లికి వందనం పథకం అమలు విజయవంతం కావడంతో వైకాపా నాయకులు జీర్ణించుకోలేక అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నారన్నారు. ఎంతమంది చదువుకుంటే అంతమంది పిల్లలకు తల్లికి వందనం అమలు చేస్తున్నారని తెలిపారు. పిల్లల చదువుకు ఆర్థికంగా ఆ కుటుంబానికి అండగా ఉండే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని అన్నారు. రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ బాబు విద్యా శాఖలో ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తున్నారని తెలిపారు. మధ్యాహ్నం భోజన పథకానికి డొక్కా సీతమ్మ పేరు పెట్టి సన్న బియ్యంతో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్నారన్నారు. పాఠశాలలు ప్రారంభం రోజే విద్యార్థి మిత్ర కిట్లు అందించారని చెప్పారు. రాష్ట్రంలో ఎప్పుడూ లేనివిధంగా ముఖ్యమంత్రి సహాయనిధి కింద ఏడాదిలో రికార్డు స్థాయిలో 400 కోట్ల రూపాయలు బాధితులకు అందించిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని




అన్నారు. రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు పథకాలు అమలుపై ప్రజల్లో వస్తున్న ఆదరణ ఓర్వలేక సంఘ విద్రోహకశక్తులను రెచ్చగొడుతూ...గంజాయి బ్యాచ్‌ని పరామర్శించడానికి వచ్చి మహిళలు పోలీసులపై రాళ్లు చెప్పులతో విచక్షణారహితంగా దాడి చేసిన ఘనత ఈ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. గతంలో అంతులేని అవినీతిలో వేల కోట్ల రూపాయలు దోచుకున్న దోపిడీదారులపై కూటమి ప్రభుత్వ విచారణ చేసి కఠిన చర్యలు తీసుకుంటుందని అన్నారు. విశాఖలో నిర్వహించే యోగా దినోత్సవానికి పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని కూటమి నాయకులు, కార్యకర్తలకు మామిడి గోవిందరావు పిలుపునిచ్చారు. సమావేశంలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546